
# విజయం
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

ఆదివారం /జులై 09 / 2023

https://vijayamdaily.com

- వైఎస్ఆర్ పాలనను పాలేరు ప్రజలకు అందించేందుకే వస్తున్నా
- గడగడపకు వైఎస్ పాలన అందించే బాధ్యత నాదే
- ఈ పాలేరు గడ్డకు నమ్మకంగా సేవ చేస్తా
- పాలేరు నియోజకవర్గ ప్రజా ప్రస్థానం పాదయాత్ర మళ్ళీ కొనసాగుతుంది
- పాలేరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైఎస్ షర్మిల

# పాలేరులోనే పోటీ చేస్తా..



**పాలేరు గడ్డ వైఎస్సార్ బిడ్డకు అడ్డా**

**మట్టి సాక్షిగా మాటిచ్చా.. పాలేరు ప్రజలకు సేవ చేస్తానని**

వివరాలు 02లో..

## కలిసి నడుద్దాం..!

- ట్యాంక్ బండ్‌పై పొంగులేటి ఈవెనింగ్ వాక్...!
- వాకింగ్‌లోనే కాదు... రాజకీయంగానూ శీనన్నతో కలిసి నడిచేందుకు సిద్ధమన్న వాకర్స్



వివరాలు 03లో..

(ఖమ్మంప్రతినిధి/వైరా-విజయం న్యూస్)

సాయం సంధ్యావేళ.... సమయం రాత్రి ఏడుగంటలు... పొద్దంతా ఉమ్మడి ఖమ్మంజిల్లా ప ర్యటనలో బిజీబిజీగా గడిపిన పొం గులేటి శీనన్న ఈవెనింగ్ వాక్‌తో కాసేపు సేదతీరుదామని నగరంలోని లకా రం ట్యాంక్ బండ్‌కు వెళ్లారు. ఇం కేముంది శీనన్నను చూసిన అక్కడి వారంతా ఒక్కసారిగా సంతోషం వ్యక్తం చేస్తూ... శీనన్నతో కలిసి

## ప్రజా సమస్యలు పరిష్కార వేదికగా సోషల్ మీడియా

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా కేంద్రంగా ఎండగట్టాలి
- సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



వివరాలు 02లో..

## ప్రజల గుండెల్లో నిలిచిన ప్రజానేత్రం వైఎస్ఆర్..!

- అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సాఆర్ దే
- ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ కావాలి
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే మన లక్ష్యం
- రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి
- వైరాలో అబ్బుర పరిచిన భారీ మోటర్ సైకిళ్ల ర్యాలీ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఇందిరమ్మ ఇళ్లు... వితంతు... అసరా పెన్షన్లు...108, 104... ఆరోగ్య శ్రీ... ఫీజు రియంబర్స్ మెంట్... రుణమాఫీ... లాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడి గుండెల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంతమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనని అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని మరిపించి... మురిపించేలా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని ధంసలాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

వివరాలు 02లో..

# పాలేరులోనే పోటీ చేస్తా..



(ఖమ్మంప్రతినిధి/ఖమ్మం రూరల్-విజయం న్యూస్)

నేను పాలేరు నియోజకవర్గంలోనే పోటీ చేస్తాను.. ఎవరు ఏమాత్రం అనుమానపడొద్దు.. నేను ఇదే పాలేరు మట్టి సాక్షిగా మీ అందరికి మాట ఇచ్చాను.. మాటతప్పుకునేది లేదు.. కచ్చితంగా వైఎస్ రాజశేఖర్ బిడ్డ పాలేరు నియోజకవర్గ బిడ్డగానే పోటీ చేస్తానని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ స్పష్టం చేశారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి సమీపంలో వైఎస్ షర్మిళ నూతన గృహ నిర్మాణం చేస్తున్న ప్రాంతంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రారంభించేందుకు వచ్చిన వైఎస్ షర్మిళకు వైఎస్ఆర్ టీపీ జిల్లా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం అతిపెద్ద వైఎస్ఆర్ విగ్రహాన్ని వైఎస్ షర్మిళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆరేళ్ల సమయంలో అనేక సంక్షేమాభివృద్ది పతకాలను అందించిన నాయకుడని కొనియాడారు. పేద ప్రజల సమస్యలను పాదయాత్రలో తెలుసుకుని ఆ సమస్యలను తూచా తప్పకుండా పరిష్కరించి, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికి పార్టీలకు అతీతంగా అందించిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఉన్నవారికే మెరుగైన వైద్యం అని చెప్పుకుంటున్న సమయంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేసి అందరికి మెరుగైన వైద్యం, ఉన్నవారైన, పేదవారైన ఒకే రకంగా కార్పోరేట్ వైద్యాన్ని అందించిన మహానాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. అంతే కాకుండా అందరికి ఉపాధి కల్పించేందుకు మహాత్మగాంధీ ఉపాధిహామి పథకం, కిలో 2 రేషన్ బియ్యం, 9 రకాల నిత్యావసర సరుకులను అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందన్నారు. రైతులకు బీమా పథకం, రైతులు చేసిన అప్పులన్నింటికి ఒకే సంతకంతో రుణమాఫీ చేసిన రైతుల పక్షపాతి వైఎస్ఆర్ అని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రజలకు, యువకులకు, విద్యార్థులకు అందించారని అన్నారు. అందుకే ఆయన ప్రజల గుండెల్లో చెదరి ముద్రవేసిపోయారని, ఆయన చనిపోయి ఏళ్లు గడుస్తున్నప్పటికి ఆయనపై అభిమానం పోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు వైఎస్ఆర్ చేసిన పథకాలను అమలు చేయడం తప్ప కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టి అందరికి అందేవిధంగా అమలు చేశారా..? అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ అన్నారు.. కొందరికే ఇచ్చారు, ధళితబంధు అని అన్నారు..కొందరికే



ఇచ్చారు.. రైతుబంధు అన్నారు, దోపిడిదారులందరికి ఇచ్చారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు చేసినప్పటికి ఒక వైఎస్ఆర్ ను మాత్రమే ప్రజలు గుర్తుంచుకున్నారంటే ఆయన ఎలాంటి పరిపాలన అందించారో, ఆయన తరువాత వచ్చిన వారు ఎంత దరిద్రమైన పరిపాలన అందిస్తున్నారో మనందరికి తెలిసిందేనని అన్నారు.

## రాజన్న రాజ్యం మీ వద్దకు తీసుకొస్తా

రాజన్న చేసిన సంక్షేమాభివృద్ది పథకాలను తిరిగి ప్రజలకు చేరువ కావాలంటే, వారికి దక్కాలంటే వైఎస్ఆర్ బిడ్డ పాలేరు నియోజక వర్గంలో గెలవాలని వైఎస్ షర్మిళ కోరారు. వైఎస్ఆర్ చేసిన పథకాలన్నింటిని కచ్చితంగా పాలేరు ప్రజలకు అందజేస్తానని హామినిచ్చారు. మీ ఇంటికే తీసుకొస్తానని, ప్రతి పేదవాడికి, ప్రతి ఓటర్ కు అందే విధంగా ప్రయత్నం చేస్తానని హామినిచ్చారు. వైఎస్ఆర్ పాలనను తలపించే విధంగా, పాలేరు ప్రజలు మురిచే విధంగా పాలన కొనసాగిస్తానని హామినిచ్చారు. వైఎస్సార్ పాలన పాలేరు గడ్డమీద ప్రతి ఒక్కరికీ అందిస్తా అని చెప్పా, మళ్ళీ చెప్తున్న వైఎస్సార్ పాలన ప్రతి గడపకు చేరువవేస్తానని హామినిచ్చారు.

## పాలేరు నుంచే పోటీ చేస్తాను

పాలేరు నియోజకవర్గం నుంచే కచ్చితంగా పోటీ చేస్తానని వైఎస్ షర్మిళ తెలిపారు. పాలేరు గడ్డపై ప్రమాణం చేసి చేప్పానని, తప్పుకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరతాననే ప్రచారం చేస్తున్నారని, పాలేరు నుంచి పోటీ చేయడం లేదు, రాజ్యసభకు వెళ్తున్నావని కొందరు అనుకుంటున్నారని కానీ అలాంటిదేమి లేదన్నారు. కచ్చితంగా పాలేరు నియోజకవర్గం నుంచే అసెంబ్లీకి పోటీ చేస్తానని హామినిచ్చారు. అలాగే అతి త్వరలోనే మరోసారి పాలేరు నియోజకవర్గం మొత్తం కలిసి తిరిగేలా పాదయాత్ర చేపడుతున్నామని హామినిచ్చారు. పాదయాత్రలో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటానని పేర్కొన్నారు. అతి త్వరలోనే పాదయాత్ర ప్రారంభం అవుతుందని, 4వేల కిలోమీటర్ల ప్రస్థానం ఇక్కడే పాలేరు గడ్డ మీదనే పూర్తి చేస్తామని హామినిచ్చారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుస్తానని హామినిచ్చారు. పాలేరు గడ్డ వైఎస్సార్ బిడ్డకు అడ్డా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, పిట్టా రాంరెడ్డి, క్రిష్ణమోహన్ తదితరులు హాజరైయ్యారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన ప్రజానేత్రం వైఎస్ఆర్...!

**మొదటి పేజీ తరువాయి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమమైన ముఖ్యమంత్రులు అనగానే కేవలం ఇద్దరు పేర్లు మాత్రమే వినిపిస్తాయన్నారు. ఒకరు నందమూరి తారక రామారావు కాగా, మరొకరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైఎస్ చనిపోయి ఏళ్లు గడిచిన నేటికి ప్రజలు స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన మంచి పనుల ద్వారా మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. రాబోవు కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం, నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎం.డి. ముస్తఫా, మియాభాయ్,



ఇమామ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, బోడా శ్రావణ్ కుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, చావా శివరామకృష్ణ, పల్లె బోయిన చంద్రయ్య యాదవ్, దుంపల రవికుమార్, చెల్లా రామకృష్ణా రెడ్డి, కె .వి. చారి, మందడపు నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, వేముల సీత, శ్రీ కళా రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తాళ్లూరి రాము, ఎయిర్ టెల్ నరసింహారావు, ఉమ్మినేని కృష్ణ, కొడాలి గోవిందరావు, వట్టికూటి సైదులు గౌడ్, కరాటే వేణు, ఉపేందర్, యువనేత గోపి, ఆటో ప్రసాద్, ఎ.వి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో భారీ బైక్ ర్యాలీ

వైఎస్సార్ జయంతి వేడుకలను పురస్కరించుకుని వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. సుమారు వెయ్యి బైక్ లతో జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వైరా లోని వైఎస్సార్ విగ్రహానికి పొంగులేటి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు విజయబాయి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతగాని జైపాల్, ధార్న రాజశేఖర్, చింతనిప్పు సుధాకర్, మిట్టపల్లి నాగి, పణితి సైదులు, మచ్చా రామారావు, తిరుపతి శ్రీను, లక్ష్మిబాయి, జాలాది రామకృష్ణ, కొల్లి రమేష్, ఉస్సేన్, రహీం, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కార వేదిక గా సోషల్ మీడియా

(ఖమ్మం-విజయంన్యూస్):

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోషల్ మీడియాని ఉపయోగించుకోవాలని, మతోన్మాద శక్తుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా కేంద్రంగా ఎండగట్టాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవనంలో సోషల్ మీడియా పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్ నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా పదునైన ఆయుధంగా తయారైందని అన్నారు. సమాచారాన్ని చేరవేయడంలో సోషల్ మీడియా అన్ని రంగాల్లోకన్న ముందంజలో ఉందన్నారు. సోషల్ మీడియాను మంచి పనులకు ఉపయోగించుకుంటే ఎంతో మంచి జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం విలువైన సమాచారాన్ని ప్రభుత్వానికి,అధికారులకు, ప్రజలకు చేరవేసి ప్రపంచంలో ఎన్నో సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, వై విక్రం, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, పాలేరు సోషల్ మీడియా బాధ్యులు బోడపట్ల కార్తిక్, సోషల్ మీడియా మండల నాయకులు పొన్నం వెంకట్ రమణ, ఉమేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు..



(నేలకొండపల్లి-విజయంన్యూస్)

టిపిసిసి తెలంగాణ సీఎల్పీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ టీపీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల పట్టణంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నందు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా:వైస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...తొలుత కేక్ కట్ చేసి,నివాళులు అర్పించారు...అయన చేసిన సేవలు స్మరించుకున్నారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చిన నాయకుడు, పేదలకు ఇందిరమ్మ ఇల్లు,మెరుగైన వైద్యం కల్పించడానికి ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశారని అన్నారు. ఉన్నత చదువు చదువుకోవటానికి ఫీజు రియంబర్మెంట్ లాంటి పథకాలు నిరుపేద విద్యార్థులకు చేశారని, వైస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడుద్దాం..వారు కన్న కలలు అని నెరవేరిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరట్లగూడెం ఎంపిటిసి, నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగురి వాసవి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి శేఖర్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ,నేలకొండపల్లి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జిల్లాపల్లి నాగేశ్వరరావు, నేలకొండపల్లి ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు మామిడి సుభద్ర,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలడుగు అప్పారావు, బచ్చలకూరి నాగేశ్వరరావు, దేశబోయిన నాగేశ్వరరావు, కొండబాల రాంబాబు, కాసాని సత్యనారాయణ, సింగు ఉపేందర్, ఉపేందర్, కాశబోయిన మల్లయ్య, గుండా బ్రహ్మం ,చిలకల ఎర్రయ్య, మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్తి కోటి, లంజపల్లి వీరబాబు రాయపూడి రోహిత్, సాయి యాదవ్ మారుతి ఏకేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## రాయిగూడెంలో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి కార్యక్రమం రాయ గూడెం గ్రామంలో ఖమ్మం



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిన వేణు వైయస్సార్ విగ్రహానికి పూలదండ వేసి పూలతో నివాళులు అర్పించి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రైతులకు వైయస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకుడు నంబూరు నరేష్, బోయిన రేణుక రావు,.నాగేశ్వరావు, కాలింగి నాగయ్య, పందిటి కోటేశ్వరరావు, పందిటి వీరయ్య, కోసూరి రాజబాబు, సురేష్, ఈరన్న, చంద్ర రావు, లక్ష్మీపతి, వేణు, తిరుపతి, వెంకయ్య, బడే మియా, శేషయ్య తదితరులు పాల్గొన్నారు

# కలిసి నడుద్దాం...!


మొదటి పేజీ తరువాయి..



నడిచేందుకు ఉత్సాహకత చూపారు. శీనన్నతో వాకింగ్ లోనే కాదు.... రాజకీయంగా ఆయన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయనతో కలిసి నడిచేందుకు సిద్ధమని ఈ సందర్భంగా వాకర్స్ కొందరు శీనన్నకు తమ మద్దతు తెలిపారు. సుమారు గంట సేపు లకారంలో సేద తీరిన పొంగులేటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ట్యాంక్ బండ్ కు వచ్చిన పలువురితో ఏ ఊరి నుంచి వచ్చారు... ఎంత మంది పిల్లలు... ఏం చదువుతున్నారు.... ఎక్కడ ఉంటారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వయస్సులో పెద్దవారిని దగ్గరికి తీసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ నేపథ్యంలో కొందరు శీనన్నకు కరచాలనం చేసి... ఫొటో తీసుకునేందుకు ఆసక్తి చూపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన మద్ది

(ఖమ్మం రూరల్-విజయంన్యూస్)



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఖమ్మం రూరల్ ఎంపీడీఓ కార్యాలయం ముందు జరిగిన నిరసన దీక్షకు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. మద్ది మాట్లాడుతూ, జీ ఓ నెం. 51 ను సవరించాలని, పాత విధానాన్ని అమలుచేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, అర్హులైన పంచాయతీ కార్మికులను పేర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనంగా పంచాయతీ సిబ్బందికి రూ.19,000 ఇవ్వాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, గ్రేట్యూటీ ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని మద్దికి అందజేశారు. ఈ విషయాన్నీ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రేణుక చౌదరి ల దృష్టికి తీసుకవేళ్తానని మద్ది యూనియన్ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మాజీ జడ్పీటీసీ మోహన్ రావు, ఎంపీటీసీ నంద్ర ప్రసాద్, యూనియన్ నాయకులు లాలయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద దాడులను వ్యతిరేకించాలి



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బడ పెట్టుబడిదారీ వ్యవస్థల్ని ఆదాని అంబానీ కంపెనీలను పెంచి పోషిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం.. మతం పేరుతో మతోన్మాదాన్ని ప్రేరోపిస్తుదంని సీపీఎం జిల్లా కార్యదర్శి మద్దెల ఉపేందర్ అన్నారు. రాష్ట్ర సోషల మీడియా పిట్టల రవి హాజరైయ్యారు. ముస్తాబ్ నగర్ శాంతినగర్ కాలేజీ ఎదురుగా ఎంఎస్సీ ఫంక్షన్ హాల్ లో ఈరోజు రేపు సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో దాసరి నాగేశ్వరరావు అధ్యక్షన రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న సందర్భంగా వన్ టౌన్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పలు వ్యాపార సంస్థల్ని పెంచి పోషిస్తూ బడా పెట్టుబడిదారీ వ్యవస్థల్ని ఆదాని అంబానీ కంపెనీలను పెంచి పోషిస్తూ దేశాన్ని మరింత పేదరికంలోని నిట్టబడుతుంది. అని తెలియజేశారు అదే విధంగా మరో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర సోషల్ మీడియా బాధ్యులు పిట్టల రవి మాట్లాడుతూ ప్రజల మధ్యన కులాలు మతాలు పేరు చెప్పి మతోన్మాద దాడులు వ్యాపారాలు చేస్తున్నటువంటి బీజేపీ ప్రభుత్వాన్ని దాని వెనక ఉన్నటువంటి ఆర్ఎస్ఎస్ సంస్థని గ్రహించి వ్యతిరేకించాల్సిన అవసరం ఉన్నది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎంఏ జబ్బర్ పార్టీ సీనియర్ నాయకులు మోటమర్రి జగన్మోహన్ ఖయ్యూం అప్రోచ్ సమీనా సుధాకర్ బేగం అజిత సరస్వతి భాస్కర్ చిన్న అఫ్జల్ నరసింహ సుధాకర్ కూరపాటి శ్రీనివాస్ రావులపాటి నాగరాజు.. మీద ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ సేవలు అజరామరం



**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**-సంజీవ రెడ్డి భవనంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు**
**-గుజరాత్ హై కోర్టు స్టే నిరాకరణపై నిరసన**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి బడుగు బలహీన వర్గాల వారికి చేసిన సేవలు అజరామరం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్య మంత్రి గా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మహిళలకు పావలా వడ్డీకే రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య శ్రీ సేవలు,విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్, విదేశాల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ఉచిత విద్యుత్ పతకం వంటి కార్యక్రమలతో యావత్తు ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిర స్థాయి గా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజన్న రాజ్యం మళ్లీ తిరిగి తీసుకొస్తామని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వానికి సంబంధించి గుజరాత్ హైకోర్టు స్టే నిరాకారించినందులకు నిరసన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ (బీజేపీ) దిష్టి బొమ్మ ను దహనం చేసి మాట్లాడారు.మోడీ ఇంటి పేరు పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే తప్పుడు ఆరోపణలతో సూరత్ కోర్టు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే అని అన్నారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ గుజరాత్ హై కోర్టు లో పిటిషన్ వేయగా ఆ పిటిషన్ ను కొట్టివేయడం దారుణమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ద సంస్థలను స్వతంత్రంగా పని చేసుకొనివ్వడం లేదని ఆరోపించారు. ఒక పక్క బీజేపీ పై వ్యతిరేకత మొదలైన ఇంకా సిగ్గు రావడం లేదని మండిపడ్డారు. బిజెపి ఎన్ని పన్నాలు పన్నిన కేంద్రంలో అధికారం కాంగ్రెస్ దేనని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు, వడ్డే నారాయణరావు, జిల్లా అనుబంధ సంఘ ఐఎన్టీయుసీ ,మహిళా, ఎస్సీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య,మొక్కా శేఖర్ గౌడ్, నాయకులు తాళ్లూరి హనుమంతరావు, మద్ది వీరారెడ్డి, గజ్జెల్లి వెంకన్న, ముడుముంతల గంగరాజు యాదవ్, భానోత్ బాలాజీ నాయక్,భూక్యా బాలాజి నాయక్, మిక్కిలినేని నరేందర్,పెంద్ర అంజయ్య,కార్పొరేటర్లు సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, నాయకులు పల్లెబోయిన భారతీచంద్రం, నగర మైనారిటీ, ఎస్సీ, ఐఎన్టీయుసీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ భాయ్, శంకర్ నాయక్, నరాల నరేష్,మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, రామూర్తి నాయక్, భోజడ్ల సత్యనారాయణ, గడ్డం వెంకటయ్య, నూకారపు వెంకటేశ్వర్లు, జహీర్ భాయ్, అక్కినేని పూర్ణచందర్ రావు, తోటకూర రవిశంకర్, తవిడబోయిన రవి, పిట్టల రాము, బచ్చలకూర నాగరాజు, అంజి, తూములూరి లక్ష్మీనరసింహారావు, రియాజ్, కా లవ నరసింహారావు, గోపి, దేగల ఉపేందర్, పర్వాత శ్రీను, దివ్య, పుష్ప, కొంటెముక్కల నాగేశ్వరావు, శీలం శ్రీను, ముజాహిద్దీన్, వాసిమ్, రియాజ్, ఉన్నం రాజశేఖర్, సాదే శంకర్, ఉపేందర్, గజ్జి సూర్యనారాయణ, గాదర్ బాబు, శ్రీశైలం, కొట్టె రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేశరాజ్యంగాన్ని రక్షించాలని అంబేద్కర్‌కు వినతి

## వైరా నియోజకవర్గంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో బెయిల్ కోసం గుజరాత్ కోర్టులో కేసు ఫైల్ చేస్తే ఆ ఫైల్ చూడకుండానే గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి బెయిల్ రద్దు చేయడాన్ని నిరసిస్తూ దేశంలో రాజ్యంగం అమ్ముడు పోయిందని, రాజ్యాంగాన్ని కాపాడాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ మెంబర్ మాలోతు రాందాసు నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. రాహుల్ గాంధీ గారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కార్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మోదీ బీజేపీ ప్రభుత్వంనీ వ్యేతిరేకంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో జరుగుతున్న అరాచక శక్తులు పాలనను ప్రజలకు గమనిస్తున్నారు బీజేపీ మోదీ సర్కార్ చేస్తున్న రాజ్యాంగ విరుద్ధంగా సాగుతోందని రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలు తికుంటున్న మోదీ సర్కార్ రాహుల్ గాంధీ నీ ఎదకొలేక తప్పుడు కేసులు పెట్టి జైలుపాలు చేయాలని నికు అనుకూల న్యాయమూర్తులను పెట్టుకొని రాజ్యాంగ విరుద్ధంగా పనిచేస్తున్నారు ఇది ప్రజలు గమనిస్తున్నారు మోదీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండు కలిసి ఆడుతున్న నాటకానికి త్వరలో ప్రజలు బుద్ది చెప్తారని అన్నారు. రాహుల్ గాంధీ నీ మీరు ఏమి చెయ్యలేరు రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు అతి త్వరలో మీకు గుణపాఠం చెప్తామని మీరు ఎన్ని కుట్రలు పన్నినా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధానమంత్రి అవుతారని మోదీ ప్రభుత్వాన్ని రాందాస్ నాయక్ ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,పొదిల హరినాథ్,పాలేటి నరసింహరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్,ఎంపీటీసీ సభ్యులు మాట్టూరి కృష్ణారావు, దర్జీ చెన్నరావు, గొల్లపూడి కృష్ణారావు, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, పణితి శ్రీను, పొట్లపల్లి శ్రీను,ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి, పమ్మి వెంకయ్య, కన్నెగంటి నగేష్, దొంతిబోయిన వీరేంద్ర,వాడపల్లి రామారావు,షేక్ రహీమ్, ఖమ్మం మీరా, ఏదునూరి కోటయ్య, తోటకూర గోపి, తెళ్ళూరి వీరయ్య, ధరావత్ శంకర్ నాయక్, తాటి వెంకట్, వెంకీ, వెంకట్, సురేష్, విజయ్, దంతాల శ్రీను, పర్నా రాములు, చారి,స్టాలిన్, బ్రహ్మారాసి హనుమంతరావు, చింతల మాధవ రావు, మద్దిని అప్పారావు, పసంగుల పాటి రవి, కాకాటి రాహుల్, షేక్ షకీల్,షేక్ పండు, పమ్మి మురళి, పమ్మి వెంకటేశ్వర్లు, పఠాన్ ఆయుబ్ ఖాన్, షేక్ చిచ్చే జాని పాల్గొన్నారు.



# ఎండి బహుదూర్‌కు కొండూరు సుధాకర్ పరామర్శ

**తల్లాడ జూలై 08 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్ ను కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి అనుచరులు కొండూరు సుధాకర్ పరామర్శించారు. ఇటీవలే బహుదూర్ తండ్రి మరణించగా శనివారం వారి గ్రామానికి వెళ్లి బహుదూర్ల వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తూము వెంకటనారాయణ, దుండేటి కేశవరెడ్డి, మల్లవరం ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, మాగంటి శీను తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన పొంగులేటి

**ఏన్కూరు జులై 8 (విజయం న్యూస్)**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం నివాళులు అర్పించారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగాఏన్కూరు ప్రధాన సెంటర్లో వైయస్సార్ విగ్రహానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు పలువురి సంఘీభావం

**ఏన్కూరు జులై 8 (విజయం న్యూస్)**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శనివారంపలువురు సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, మాలోతు రాందాస్ నాయక్, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీఅండగా ఉంటుందన్నారు.

# మానవత్వం చాటుకున్న వెంకట్

**రవికుమార్‌కు ఆర్థిక సహాయం చేసిన జ్యోతి చికెన్ సెంటర్ యజమాని...**

**చీమలపాడు బాధితుడికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన జ్యోతి చికెన్ సెంటర్ యజమాని వెంకట్ పచ్చిపాల.**



**కారేపల్లి/ఖమ్మం,జూలై 08(విజయం న్యూస్)**

తోటి స్నేహితుడు రవికుమార్ చీమలపాడు ఘటనలో కాలు కోల్పోవడంతో తనకు తోచిన సాయం అందించాలనే సంకల్పంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని వెంకటియ్య తండ గ్రామానికి చెందిన ఆంగోత్ రవికుమార్ ను కారేపల్లి జ్యోతి చికెన్ షాప్ అండ్ ట్రేడర్స్ యజమాని వెంకట్ పచ్చిపాల పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల పరిధిలోని చీమలపాడులో గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ఒక కాలు కోల్పోయి మరొక కాలుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించి చికిత్స పొందుతున్న ఆంగోత్ రవికుమార్ ను వెంకటియ్య తండా గ్రామంలో వారి ఇంటి వద్ద వెళ్లి జ్యోతి చికెన్ షాప్ యజమని వెంకట్ పచ్చిపాల రవికుమార్‌ను పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకట్ పచ్చిపాల మాట్లాడుతూ.. మిత్రుడు రవికుమార్‌కు ఈ సంఘటన జరగడం బాధాకరమని అన్నారు. వారు త్వరగా కోలుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని కల్పించారు. రవికుమార్‌ను ఆర్థిక సహాయం అందించిన వెంకట్ పచ్చిపాల తో పాటు వెంకటియ్య తండా వార్డు మెంబర్ బాలునాయక్, యువకులు శ్రీనివాస్, మహేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి

**తల్లాడ జూలై 08 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు చేపట్టిన దీక్ష శిబిరం సమ్మెలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం పొంగిలేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలో సుమారు 50 వేల మంది పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు, వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదు,గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని ఇతర చట్టబద్ధహక్కులు సౌకర్యాలు కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి చట్టబద్ధహక్కులు కల్పించాలని జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి ఒక్కరికి కనీస వేతనం 20000 చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ కార్మికుల యొక్క డిమాండ్లు నెరవేరుస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**తల్లాడ జూలై 08 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం మల్లారం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అందులో భాగంగా సుధాకర్ మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. కేకులు కట్ చేసి మిఠాయిలు స్వీట్స్ పంపిణీ చేశారు. సుధాకర్ వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి రాజశేఖర్ రెడ్డి: పొంగిలేటి

**తల్లాడ జూలై 08 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి హాజరై తల్లాడ ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం పొంగిలేటి మాట్లాడుతూ ప్రతి పేదవాడు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు, ఆరోగ్యశ్రీ ద్వారా పేదవాడికి ఉచిత వైద్యం అందించిన ఘనత వారికి దక్కుతుంది, రాజశేఖర్ రెడ్డి హయాంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి ప్రతి వ్యక్తికి దగ్గరైన మనిషి అత్యున్నత విలువల కలిగిన మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి అని సూచించారు. ఆయన మరణించి ఇన్ని సంవత్సరాలైనా ప్రతి ఒక్క అభిమాని గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.

# పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే



**ఏన్కూరు, జూలై 8(విజయం న్యూస్):**

గిరిజన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ, పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ అన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసోపేతమైన కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేశారని, రైతుబంధు డబ్బులు వారి, వారి ఖాతాల్లో వేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ కు, ఎమ్మెల్యే రాములు నాయక్ కు నియోజకవర్గ ప్రజలు, గిరిజన బిడ్డలందరి తరపున సురేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఏన్కూరులో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి

**ఏన్కూరు. జులై 8 (విజయం న్యూస్)**

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. బాణాసంచా కాల్చారు. అనంతరం ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి వైయస్సార్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దారావత్ రామ్మూర్తి నాయక్, మాలోతు రాందాస్ నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# సైబర్ నేరాలపై అవగాహన: ఎస్సై రవి

**ఏన్కూర్ జులై 8 (విజయం న్యూస్)**

ఏన్కూర్‌లో శనివారం సాయంత్రం సైబర్ నేరాలతోపాటు ఇతర అంశాలపై ఎస్ఐ బాదావత్ రవి ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు, వాహనాలకు ఉండవలసిన ఆధారాలను, హెల్మెట్, సీసీ కెమెరాలు, అపరిచిత వ్యక్తుల నుండి సెల్ ఫోన్‌లో వచ్చే మెసేజ్ లు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ రావు, పోలీస్ సిబ్బంది శంకర్ శ్రీను రవి తదితరులు పాల్గొన్నారు.